# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

**P.O. Box 80, KAKINADA-533 001**

*Editor* **J.C. CHOATE**

*Managing Editor* **JOSHUA GOOTAM**

*Pleading for restoration of pure New Testament Christianity.*

సంచిక 3 — అక్టోబరు **1980** — సంపుటి 1


## సంపాదకీయము

## బోధకుల ఆవశ్యకత

**( *The Need for Preachers* )**

"మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి" యని క్రీస్తు చెప్పెను (మార్కు 16:15, 16). "వాక్యమును ప్రకటించుము; సమయమందును, అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుము, ఖండించుము, గద్దించుము, బుద్ధి చెప్పుము" అని పౌలు తిమోతికి వ్రాసెను (2 తిమోతి 4:2). మరల అతడిట్లు చెప్పెను: "ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును. వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? వినని వానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు? ప్రకటించువారు

పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు? ఇందు విషయమై ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదము లెంతో సుందరమైనవి అని వ్రాయబడి యున్నది" (రోమా 10:13-15).

క్రీస్తు సువార్తను ప్రకటించుటలో బోధకుని ప్రాముఖ్యతను ఈవచనముల నుండి మనము వెంటనే చూడగలము. అతనికొరకొక ఖచ్చితమైన స్థానము, ఒక ప్రత్యేక ఆవశ్యకత యున్నది. రక్షణ శుభవార్తయైన ప్రభువు వర్తమానమును, క్రీస్తు సువార్తను అందించువాడతడే అయ్యున్నాడు.

అనేక బోధకుల ఆవశ్యకత ఎంతైనా ఇప్పు డున్నది. వారు క్రైస్తవులు, నమ్మకముగా యున్న క్రీస్తు సంఘసభ్యులు, నిష్కపటులు మరియు సమర్పించుకొనినవారు. అంతేకాదు, వారు దేవుని వాక్యజ్ఞానము కలిగి, దేవుని సత్యవాక్యమును నశించుచు మృతి జెందుచున్న లోకానికి ప్రకటించు శక్తి సామర్థ్యములు కలిగినవారు.

ప్రపంచమందంతటా అనేకమంది బోధకుల అవసరత ఎంతో యున్నది. భారతదేశయులోనే ప్రతి పట్టణమునకు, గ్రామమునకు ప్రతి వ్యక్తికి రక్షణ వర్తమానము నందించుటకు వందలకొలది, వేలకొలది సువార్తికుల అవసరత ఎంతో యున్నది. భారత దేశములో క్రీస్తు సంఘము ఇంకను బాల్యదశలోనే యున్నందునను, సంఖ్యలో స్వల్పముగానే యున్నందునను ఈ పనిని చేయుటకు, ప్రజలను మార్పు చేసి, బోధించి తర్ఫీదు నిచ్చుటకు కొంతకాలము పట్టును. అట్లే స్థానిక సంఘములుకూడ పెరిగి తమ బోధకులను తామే పోషించుకొనే స్థితి వచ్చుటకు కొంతకాలము పట్టును.

ఈలాగా బోధించుటకు ఆసక్తిగలవారు త్యాగమూర్తులై తమ అవసరతలను తీర్చుకొనుటకు ఒక వృత్తిలో నిమగ్నులై యుంటూ లేదా తమ కుటుంబ సభ్యులపై ఆధారపడుచు బోధించుటకు ఇష్టపడవలెను. అప్పుడు దేవుని వాక్యమును బోధించుటకు లేక ఉపదేశించు

టకు తమకు దొరికిన ప్రతి అవకాశమును వారు సద్వినియోగము చేసి కొన వలెను. అట్టి సమర్పణ జీవితమునుబట్టియు, నిస్వార్థ సేవను బట్టియు క్రీస్తు సువార్త వ్యాప్తి జెందును.

ఈ గొప్పపనిలో పాలు పుచ్చుకొనుటకు ఆసక్తిని చూపించు వారిలో నీవొకడవేమో. అయితే యిది కష్టమైన పనియని, దీనినుండి నీవు పొందే భౌతిక లాభము ఏమియు లేదని నీవు జ్ఞప్తి యుంచుకొన వలెను. అంతేకాదు, నీకున్న శ్రేష్ఠమైన దాని నంతటిని ఈ పనిలో విని యోగించవలసి వచ్చును. ఇదే సమయములో వేషధారులు, జీత గాండ్రు మొదలయినవారు పనికిరారు అని జ్ఞాపక ముంచుకొనుము. అట్టివారు త్వరలో కనుగొనబడి నిరాకరింపబడుదురు. క్రీస్తుకొరకు సేవచేయువాని జీవితమును గూర్చి మనము చెప్పుకొనుచున్నాము. దీనిలో సత్యమును బోధించుట మరియు ఆత్మలను రక్షించుట ఇమిడి యున్నది.

ఇతరులకు క్రీస్తును గూర్చి బోధించుట, రక్షణ మార్గమును గూర్చి మరియు ప్రభువు కోరుచున్న ప్రతి దానిని గూర్చి బోధించుట ఒక బోధకుని పనియై యున్నది. దీనిని అతడు ఒకనికేగాని, డజను మందికేగాని, వేలకొలది ప్రజలకేగాని లేక తాను బోధించుటకు లభ్యమైన ఎంతమందికైనాగాని అతడు బోధింపవచ్చును. అతడొక బహిరంగసభలోగాని, రేడియోద్వారాగాని లేక అచ్చు వేయించిన పత్రికలద్వారాగాని లేక మరింకొక విధముగాగాని మానవునికి దేవుని వర్తమానమును తెలియజేయ వచ్చును.

సువార్త బోధించుట సులభమని, దానివలన ధనమును సంపా దించవచ్చునని, గొప్ప పేరుప్రఖ్యాతులు గడించవచ్చునని ఒకడు తనకు తానే యజమానిగా యుండ వచ్చునని కొందరు తప్పుగా భావించుచున్నారు. ఒక విదేశీయుని దగ్గర జీతగానిగా కుదిరి తమ యిష్టానుసారముగా ప్రవర్తించుటకు అభిప్రాయ పడువారున్నారు.

మరికొందరు తమ స్వంతసంఘముసే కలిగియుండి ఒక గుంపును నడి పింపగోరుదురు. కొందరు ఇట్లు చేయవచ్చునేమోగాని క్రైస్తవుని గురి మాత్రము వేరై యున్నది.

బోధకునిగా యుండవలెనంటే ఒకనికి ఆత్మల ప్రేమ యుండ వలెను. అతడు సత్యవాక్యము నెరిగినవాడై యుండవలెను. అతడు దేవునికి విధేయత చూపినవాడేగాక, తాను బోధించుదానిని జరిగించు వాడై యుండవలెను. సంపూర్ణ సమర్పణ, కార్యదీక్ష కలిగిననాడు ఒకడు క్రీస్తు సువార్త వ్యాప్తికి ఎక్కువ తోడ్పడగలడు.

ఈ గొప్పపనిలో మీరు మాతో ఏకీభవించెదరా ? నీ వెవరవో నీవేమై యున్నావో నీ వెరుగుదువు. నీవున్నచోటనే ఆరంభించుము. నీవు క్రైస్తవుడవైన యెడల ఈ సుకృత కృషికొరకు నీ బైబిలును ప్రతి దినము పఠించుచు సిద్ధపడుము. ఎక్కువ సమయమును ప్రార్థనలో గడువుము. నీచుట్టూ యున్నవారికి క్రీస్తునుగూర్చి చెప్పుము. గుంపు లకు క్రీస్తును గూర్చి చెప్పే అవకాశములను వెదకుము. నీస్థానిక సంఘ ములో బహుశ వాక్యమును బోధించుమని నిన్నడుగుదురేమో. నీ కొరకు కొన్ని లక్ష్యముల నేర్పరచుకొనుము. వాటిని సాధించుటకు కృషిచేయుము. దేవుని వాక్యమును బోధించుటకు నీవు నిశ్చయించు కొనిన యెడల దానిని తప్పక నీవు చేయగలవు.

అన్నిటికంటె ఈలోకములో సువార్త బోధించుట ఉత్కృష్ట మైన పనియై యున్నది. నీవు సరియైన మనస్తత్వము కలిగి నిష్కపట మైన హృదయముతో ఆపనిలో నిమగ్నుడవైన యెడల ప్రభువు నీ ప్రయత్నములను దీవించును. అంతేకాకుండా నీపనిద్వారా ఆత్మలు రక్షింపబడుచు రాబోయే లోకమునకు సిద్ధపరచబడుచున్నవని తెలుసు కొనుటలో నీకు ఎంతో సంతృప్తిగా యుండును. నీ జీవితములో నీవేమిచేసినను ఇంతకన్నా ఎక్కువ చేయలేవు.

# Christian Growth

*For more FREE sermon outlines and Bible study materials online, visit [https://christian-growth.com](https://christian-growth.com)*

Christian-Growth.com offers sermon outlines, Bible studies, PowerPoint files, and gospel literature to inform and encourage Christians in all walks of life and in every part of the world. These materials are offered freely to all who wish to grow in grace and in the knowledge of our Lord and Savior Jesus Christ (2 Peter 3:18) and bear in their lives the "fruit of the Spirit" (Galatians 5:22-23).

You may use, copy, or distribute these outlines offline provided you do it free of charge. We hope you visit us often to find biblical material for your personal Bible study, sermon preparation, or Bible class. If you wish to share your faith with others on a personal basis, we have tracts on many religious topics that you might find useful.